
# మానూ మాకును కాను



ఆచంట ఉమాదేవి.

ఉదయం ఏడు గంటల సమయం.

దొడ్లో కూరగాయల పాదులకీ, పూల మొక్కలకి నీరు పోసి అలసిపోయిన వర్ధనమ్మగారు చేతిలో వున్న స్టీలు బిందెని, దొడ్డి గుమ్మం మెట్ల మీద వుంచి, ఆయాసపడుతూ, ఆ బిందె పక్కనే చతికిలబడ్డారు. చమటలు పట్టిన ఆమె శరీరానికి వేప చెట్ల మీదుగా వస్తున్న చల్లగాలి హాయిగా ఉపశమనంగా వుంది.

చుట్టుపక్కల ఎవరూ లేరు గదా అన్నట్లు ఒకసారి కలయజూసి, తడిసిపోయిన పమిటను వదులుచేసి చీరను మోకాళ్ళ దాకా పైకి లాక్కుని, కొంగుతో బొట్టు చెరగకుండా జాగ్రత్తగా మొహం ఒత్తుకుని సేదదీరారు. రంగు రంగుల పూలనీ, వాటితో పోటీ పడుతూ, పోల్చుకుంటున్నట్లు ఆ పూల దగ్గర ధగ్గరగా ఎగురుతున్న సీతాకోక చిలుకలనీ మురిపెంగా చూస్తున్న ఆవిడ దృక్కులు, ఎదురుగా వేప చెట్టు మొదట్లో సిమెంటు కుండీలోంచి తీగలు సాగి, ఏపుగా తామరాకులంత పెద్ద పెద్ద ఆకులతో వేపచెట్టు చుట్టూ అల్లుకున్న పచ్చని 'మనీప్లాంటు' తీగ మీద పడ్డాయి.

చాలా రోజులుగా ఆవిడ ఆ తీగని గమనించకపోవడం వల్ల ఇప్పుడు ఆ తీగ, నిగనిగలాడుతూ, నిండుగా, పచ్చగా కనబడుతూంటే, కళ్ళకి చల్లగా, మనసుకి హాయిగా అనిపించింది. మనసులో ఆశాజనకమైన ఒక ఊహ మెదిలింది.

'ఈ తీగ ఇలా పెరిగితే, ఇంట్లో సంపద కలుగుతుందంటారు, మరి...' అని మురిసిపోయారు.

అంతలోనే నిర్లిప్తంగా, 'ఎక్కణ్ణుంచి వస్తుంది డబ్బు! లాభాలు రావటానికి ఆయనది వ్యాపారం కాదు, పంట ఎక్కువ పండటానికి వ్యవసాయమూ కాదు. న్యాయం, అన్యాయం అంటూ కోర్టుల్లో వాదించి ఆయన సంపాదించేది... ఆయన కులాసాలకీ, విలాసాలకీ సరిపోతుంది! తను... తన కడుపున పుట్టిన బిడ్డలే తన సంపద అని నమ్మి బ్రతికిన మనిషి...' అనుకుంటూండగా, ఆవిడ మదిలో ఒక వింత వూహ 'ఇప్పుడు, సంపద కలుగబోతోందంటే మళ్ళీ తన కడుపు పండబోతూందా' అని! తన వెర్రి వూహకి తనే నవ్వుకుంటూ, 'ఇంకా నయం...! తనకి యాభై దాటి పోయాయి. పండ్లంటి అయిదుగురు పిల్లలు. ఆఖరి దానికి పాతిక దాటాయి. పైగా... తన పరిస్థితి సాధారణంగా లేదు. నీరసం, ఆయాసం, అధిక స్రావం వల్ల కళ్ళు తిరగటం! డాక్టరుకి చూపించుకుంటే ఆవిడ ఏమందీ! "మీరు జ్ఞాని కాబోతున్నారు. అంతే" అని! తన కర్థంకాక తెల్లబోయింది. డాక్టరుకి తనని చూసి జాలేసినట్లుంది— నవ్వేస్తూ, 'ఏమిటా... అనుకుంటున్నారు అవునా! మా దగ్గరకి మీ కన్నా వయసున్నవారూ, జబ్బులున్నవారూ వస్తారు. కానీ 'అమ్మా మీరు ముసలి వారవుతున్నారు...' అంటే గుడ్లురిమి చూస్తారు. పాపం జుట్టుకి రంగు వేసుకుని, ముఖానికి పూత పూసుకుని తాప్రతయపడుతూ వస్తారు. వారితో మేము 'మీరు జ్ఞాని అవుతున్నారు' అంటాం. అంతే! యవ్వనం కోల్పోవటం మనిషికి బాధాకరంగానే వుంటుంది కదా! అమ్మా, మీకు కొంచెం వైద్యం అవసరం వుంది. మరేమీ భయం లేదు. మందులున్నాయి. ఈ మందు వాడి చూడండమ్మా. తగ్గిపోతుంది. గుణం కనబడక కొత్త

బాధలు, యిబ్బందీ అయితే, ఆలశ్యం చేయకుండా వచ్చెయ్యండి. ఆపరేషను చేస్తాను. దానితో మీ బాధలన్నిటికీ విముక్తి! అసలు ఆడవాళ్ళకి తొంభై శాతం బాధలు యీ బిడ్డ సంచీ వల్లనే! అది తీసేస్తే, ఏ బాధా లేకుండా యింకో యాభై ఏళ్ళు బ్రతుకుతారు" అంది ఆ డాక్టరు. మందులు వేసుకున్నా ఏమీ గుణం కనబడ లేదు. బాధలూ తగ్గలేదు. కానీ యింక డాక్టరు దగ్గరకెళ్ళలేదు. తనలో ఏదో భయం. బెంగ! "స్త్రీ శరీరంలో అతి ముఖ్యమైన భాగం! అది లేకుండా యింకో యాభై ఏళ్ళు బ్రతికి ఏం చేయాలి! అదిగో గోడ దగ్గర మోదువారి మొద్దయిన చెట్టులా! ఏనాడో పాపం అదీ పచ్చని చెట్టేగా! ఋతుక్రమంలో పూత పూసి, కాయలు కాసి, పండి, ఎండి, కాలధర్మం చెందింది ఆ మోదు! ఆ మోదు చుట్టుపక్కల నున్న, ఆ వేప చెట్లన్నీ, ఆ మోదు పచ్చగా వున్నప్పుడు, దాని పండ్లు రాలి పడి మొలిచిన దాని సంతానమే అయి వుంటుంది. అవును, అదిగో మొదలు లావుగా వుండి అన్నిటి కన్నా ఎత్తుగా వున్న ఆ చెట్టు మొదటి సంతానం కాబోలు! ఆ పక్క చెట్టు తన రెండో సంతానం గోపిలా, అది .. రాముడు,. అది కిట్టయ్య, అలా విసిరేసినట్టు దూరంగా వున్నది తన ఆఖరిది సువర్చలా... అనిపిస్తున్నాయి! పచ్చగా వున్న యీ చెట్లకి తెలుసా... ఆ మోదు తన తల్లనీ...' అనిపించి ఆవిడ కళ్ళు చెమ్మగిల్లాయి. ఆ మోదును చూస్తూంటే ఆవేదన కలిగింది. 'బ్రతికినంత కాలం మనిషికి జీవ వేదన తప్పదు. మరది యీ మొక్కలకీ వుంటుందా! ఏమో... అవి చెప్పవు, మాట్లాడవు. గంభీరంగా మహార్షుల్లాగ జీవితం సాగించి ధన్య మవుతాయి.

మనిషికే మధనా, వేదనా! సత్యం, అహింస, కరుణ, మమత, మానవత... అంటూ స్పందించే అంతరంగంతో పొందే జీవ వేదన అదే... సుఖమూ, దుఃఖమూ కూడా...' అనిపించి నిట్టూర్పు వదిలారావిడ.

'ఎంత బాధనైనా అనుభవిస్తాను... కానీ ... ఆపరేషను మాత్రం చేయించుకోను. మనిషిని 'స్త్రీ'ని చేసే... భాగాలు తీసేయటం... అంటే... తల్లి పేగు తెంచేయ్యటం! ఆ తర్వాత బ్రతుక్కి అర్థం ఏమీ లేదు... అందుకే, అందుకే... యీ విషయం... నా రోగం... గురించి ఎవరికీ తెలియకూడదు. ఎలాగో సద్దుకుపోవాలి...' మనసు గట్టి పరచుకుని, మెల్లిగా, నిదానంగా మెట్లెక్కి, యింట్లోకి వెళ్ళారావిడ. భర్త వూళ్ళో లేనందున, ఒక్కత్తెకూ వండు కోటానికి మనసు రాక, కాస్త పప్పూ బియ్యమూ కలిపి, కడిగి పొయ్యెక్కిస్తూండగా, ఎవరో వీధి తలుపులు ఆగకుండా బాదసాగారు. గబగబా అడుగులు పడక, తడబడుతూ వచ్చి తలుపు తీశారు.

"నమస్కారమమ్మా... పనిమనిషి కావాలా?" శుభ్రమైన బట్టలలో, ముఖంలో ఆత్మ విశ్వాసం, తృప్తీ కనబరుస్తూ, అంది పాతికేళ్ళ స్త్రీ.

## గబ్బిలాలు

గెలుచుకొన్న ప్రపంచాన్ని
మనసు సౌదాం గ్రోలం
బానిసలుగా
కట్టిపడేసుకునే వాళ్ళు
సంపన్నులు!
మనసును గెలిచే
అవసరం లేదు వాళ్ళకు!

ప్రపంచాన్ని గెలిచే అవకాశం లేక
మనస్సును గెలవటం తప్పని సరై
మునులైన వాళ్ళు
నిరుపేదలు!
వాళ్ళకిక ప్రపంచమే అవసరం లేదు!

పేదరికాన్ని ఇంట్లో దాచుకుంటూ
లేని సంపన్నతను నడివీధిలో నటిస్తూ
ప్రపంచాన్ని గెలవటం సాధ్యం కాక
మనస్సును గెలుచుకుందామన్న ధ్యాస లేక
నిలకడ లేక
త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడే వాళ్ళు
మూర్ఖులు!

వీళ్ళకు అందనిది ఒకటైతే,
వీళ్ళే పారేసుకునే దింకొకటి!
సంపన్నుల కున్నది వీళ్ళకు లేక పోగా,
నిరుపేదలకున్నదీ లేదు వీళ్ళకు!
వీళ్ళకంటే భ్రష్టులు మరి లేరు!

- కలువకొలను సదానంద

తన అనారోగ్యమూ, దుర్బలత్వమూ, తలపుకి వచ్చి 'సరే'ననాలనిపించింది —

కానీ... ఆయన పూజారిలా మధ్యలో అడ్డం పడతారనీ ఆవిడకి బాగా తెలుసు.

అందుకే గుటకలు మింగుతూ వుండిపోయారొక నిమిషం. అంత వయసొచ్చినా, ఎదిగిన పిల్లలు, కోడళ్ళు, అల్లుళ్ళు ఎదురుగా, తనని 'పాపిష్టిదానా' అని గుద్దురుముతూ, ఎన్నోసార్లు కొట్టబోవటం గుర్తొచ్చి, గొంతులోకి దృఢత్వం తెచ్చుకుంటూ, "వీలు పడదమ్మాయీ.." అని పంపించేశారు.

ఆవిడ ప్రాణం వుసూరు మంటోంది. 'తనకా ఓపిక లేదు. తను పనులు తగ్గించుకున్నా, ఆయనకన్నీ కావాలి. ఎప్పుడో పాతికేళ్ళ స్త్రీగా వున్నప్పుడు ఎలా పనులు చెప్పేవారో యిప్పుడూ అంతే! ఏదో వుడకేసి పడేస్తే తినే రకం కాదు. పులుసులో ఘాటు లేదు. గోంగూరలోకి ఉల్లిపాయలే, నీళ్ళల్లో నంక పడింది మార్చి తీసుకురా. దొడ్లో అరటి గెల పండింది పళ్ళు తెంపుకురా, పెరుగులో తింటాను. పక్క నలుకుతే, పక్క దులుపు' అంటూ! ఆమెలో ఆత్మాభిమానం పొంగి, దుఃఖం కలిగింది. జలజలా కన్నీరు కారుతూంటే, శరీరం అదురుతూంటే మెల్లగా నడిచి పడక చేరారు 'ఇలా వెళ్ళిపోతే చాలు'ననుకుంటూ.

"అమ్మా... ఏం చేస్తున్నావూ... ఏదో మాడు తోంది ..." అంటూ పెద్ద కూతురు వత్సల వచ్చేదాకా ఆవిడకి మాడు వాసనే తెలీలేదు. ఒంటి మీద స్పృహ కూడా పూర్తిగా లేనట్లున్నారావిడ. వత్సలావాళ్ళు ఆ వూళ్ళోనే కాపురమున్నారు. ఆమె, భర్తా యిద్దరూ వేర్వేరు కళాశాలల్లో లెక్చరర్లు.

వత్సల కాలేజీకి వెళ్తూ దారిలోనే వున్న తల్లి యింటికి వచ్చింది, చూసిపోవటానికి కాదు–పని వుండి. 'అమ్మా పడుకున్నావేం?' అని కానీ, 'నాన్నగారు వూరులో లేరు కదా, ఒక్కత్తెవీ భయం లేకుండా నిద్రపోతున్నావా, అన్నం వండుకుని తింటున్నావా?' అని అడ గలేదామె.


"అమ్మా, నేను త్వరగా వెళ్ళిపోవాలి గాడ్రెజ్ తాళాలివ్వు..." అంది. ఆమెకి కూతురు అలా అడగటం అలవాటే. శ్రీనివాసరావుగారు వూళ్ళో వుండి, అలా అడగటం వినివుంటే, హాస్య ధోరణిగానే పోటు పొడుస్తూ "ఏమిటే వత్సలా... బందిపోటు దొంగలా... అడుగుతావూ..." అని నవ్వివుండేవారు.

వత్సల తల్లి పడుకున్న మంచం మీద దిండు క్రిందకి చేతులు పోనిచ్చి తాళాలు తీసుకుని గాడ్రెజ్ వైపు నడిచింది. వర్ధనమ్మగారు, మెల్లిగా ఓపిక చేసుకుని లేచి వంట గదిలో కెళ్ళి బొగ్గులైన పులగాన్ని దింపి, అలమారలో డబ్బా నందుకుని వత్సల దగ్గర కొచ్చారు. డబ్బా తెరవగానే వత్సల పసికట్టేసి, తల్లి చేతిలోంచి లాక్కుని, పూర్తి వుండని నోటిలో కుక్కుకుని, తింటూనే, 'త్రె, త్రె, త్రె...' అంటూ మాట్లాడింది "చాలా బాగున్నాయమ్మా సున్ని వుండలు. కమ్మగా మంచి నెయ్యితో చేశావు కదూ..." అంది గారాలుపోతూ.

"ముందు తినవే నీ యిల్లు బంగారంగానూ...' అంటూ గ్లాసుతో నీళ్ళు కూడా తెచ్చి దగ్గర పెట్టారావిడ. గడగడా నీళ్ళు తాగేసి, "అమ్మా, యీ సున్ని వుండలు... రాముడి కోసం చేసి పంపావు గదూ... నాన్నగారితో...' అంది.

వత్సలకి ఎప్పుడూ తమ్ముళ్ళతో పోటీ, జెలసీయే.

తల్లి, యే చిన్న సమస్య గురించి ఎత్తినా, వెంటనే,



"అమ్మా... రావు డికీ, నీ కోడలికీ ఎందుకు రాయవూ?" అనో, "రావుడికి తెలుసా... యిలా అనీ..." అనో అంటుంది.

"ఇంత చిన్న విషయం, అంత దూరంలో వున్న వాళ్ళ కెందుకే రాసి మనసు నొప్పించటం! నీకైనా... ఏదో కనబడ్డావని అనేశాను. అదేం పెద్ద సమస్య కాదులేమ్మా... దాని గురించి ఆలోచించకు..." అని సర్ది చెప్పేస్తారావిడ.

ఇవేళ, చాలా నీరసంగా, నిస్త్రాణగా వున్నా, అధిక స్రావంతో సమస్యగా వున్నా, వత్సలతో అనబుద్ధి కాలే దావిడకి. వినగానే, "నువ్వు విశ్రాంతి తీసుకోవాలమ్మా! రావు డికి రాయకూడదూ, కొన్నాళ్ళు నీ కోడలిని పంప మనీ..!" అంటుందని.

ఒకొక్కసారి వత్సల అనేదీ నిజమే ననిపిస్తుంది. "అమ్మా! మమ్మల్ని సాంప్రదాయబద్ధంగా పెంచి పెళ్ళి చేశారు. పెళ్ళయిన పిల్లల మీద ఆధారపడరు కదా తల్లి దండ్రులూ! పరాయి దానిగా చూస్తారు..." అంటుంది, వత్సల, స్వతంత్రంగా వంటింట్లో కెళ్ళి పాలు వేడి చేసుకుని త్రాగుతూనో, అమ్మ అలమారలో కనబడ్డ కొత్త జరీ అంచు హాండ్ లూమ్ జాకెట్టు పీసు బాగుందని తీసుకుంటూనో!

వత్సలకి తల్లి చీరలన్నీ పాతవీ, తానిది వరకు కట్టేసు కున్నవీయే కనబడి, చిరాకు వేసింది.

'అమ్మా, యీ మధ్య చీరలేమీ కొనుక్కో లేదూ. ఇవేళ రాత్రి కౌశిక్ తమ్ముడి పెళ్ళి కెళ్ళాలి. నా దగ్గర ఎన్ని చీరలున్నా రోజూ కాలేజీకీ, పార్టీలకీ, పెళ్ళిళ్ళకీ... సరిపోవు. అన్నట్లు.. నీ నెమలి పింఛం రంగు పట్టుచీర... వుండాలి... ఏదీ... ఆ... దొరికింది. అమ్మా... ఇవేళ యీ చీర తీసుకెళ్ళి కట్టుకుంటానమ్మా... ఇది నీ పెళ్ళి చీర కదూ... అబ్బా... ముప్పైరెండేళ్ళు... ఎంత జాగ్రత్తగా దాచావో. అవునులే.. ఆ కాలం జరీ, పట్టూ కూడా స్వచ్ఛమైనవి మరి! ఈ మెరుపూ, మెత్తదనమూ యీనాటి చీరల కెక్కడివీ..." అంది చీరని గుండెల కదుముకుంటూ. వత్సల ఆ చీర మీద చేయి వేయగానే, ఎన్నో ఏళ్ళ నించీ రహస్యంగా, జాగ్రత్తగా కాపాడుకున్న, తన హృదయ సామ్రాజ్యపు కోటని ఛేదించి నట్లు అనుభూతి చెందారు.

ఎన్నో ఏళ్ళనించీ ఎంతో పదిలంగా దాచుకున్న ఆ చీరని, వత్సల మడతలు విప్పుతూంటే, ఆ చీర మడతల్లో దాగిన, ఏనాటివో స్వచ్ఛమైన మృదు మధుర ముగ్ధ కుసుమాలు జారి క్రిందపడి బట్టబయలైన అనుభూతి కలిగి మనసు ఆక్రోశించింది. గుండెపై చేయి వేసుకుని దిటవు పరచు కుంటూండగా వత్సల అడగనే అడిగింది.

"అమ్మా! యీ చీర ఎప్పుడూ వుతికినట్లుగానీ, డ్రైక్లీన్ చేసినట్లుగానీ లేదు. కొత్త మెరుపు చెరగలేదు. అబ్బ... ఎంత సువాసనో... మంచి గంధం వాసన.. నీ పెళ్ళినాటి చంద నంది అవునా..." అంది సంభ్రమాశ్చర్యాలతో. ఆవిడకి గుండెల్లో ఎవరో పొడిచినట్లు సన్నగా పోటు వచ్చింది.

వర్ధనమ్మగారు కన్యగా, నవ వధువుగా కన్న కలలు స్త్రీగా, భార్యగా మారగానే కల్లలయ్యాయన్న చేదు నిజాన్ని గుండెల్లో దాచుకుని కన్నె కలల తాలుకు, తళుకు, కులుకులతో కూడిన మధుర స్మృతులను ఆ చీర మడతల్లో, అబ్బురంగా దాచేసు కున్నారు. అందుకే ఆ చీర నావిడ ఉతక లేదు. ఆ అనుభూతులను షష్ఠిపూర్తిదాకా నెమరు వేసుకోవాలని...

"అమ్మా షష్ఠిపూర్తికైనా యింకో పట్టుచీర కొనుక్కుం టావా లేక మళ్ళీ ఎప్పటిలా యిదే చీర..!" అంటోంది వత్సల మనసు చదివే విద్య తెలిసినట్లు.

కూతురు చూడకుండా కళ్ళొత్తుకుని, కూతురిని ఉల్లాస పరచాలని, "యిహిహీ..."అంటూ నవ్వారు ప్రయత్నపూర్వ కంగా. వత్సల చీర జాగ్రత్తగా హాండ్‌బ్యాగ్లో పెట్టుకుని, "అమ్మో... టయిమయిపోయిందమ్మా..." అంటూ హడా విడిగా మెట్లు దిగుతూంటే, "బొట్టు పెట్టించుకోవు టే వత్సలా..!" అంటూ వెనకనే రాబోయి, ఒళ్ళు తూలినట్లయి ఆగారు. వత్సల ఏ కళనుందో వినుక్కోకుండా వెనక్కి వచ్చింది.

బొట్టు పెడుతూ "అమ్మాయీ! సుకుమారికి పద మూడు నిండాయి కదుటే, యింకా... అమ్మమ్మకి చిమ్మి లెప్పుడు పెడ్తుందో అడుగు..." అన్నారు మురిపెంగా.

"చిమ్మిలా..." అంటూ, కనుబొమలు ముడిచి, అంత లోనే అర్థమై, "అన్నట్లు నీకు చెప్పలేదు కదూ, అప్పుడే ఆర్నెల్లైందమ్మా... నాకు తెలిసి రెండు నెలలు..!" అనేసి చకచకా మెట్లు దిగి వెళ్ళిపోతూంటే,

"ఆ ..." అంటూ నిర్ఘాంతపోయారు. వత్సల కను మరుగవ్వగానే, కళ్ళు బైర్లు కమ్మి, చెవుల్లో హోరు విని పిస్తూంటే, చేతితో స్తంభాన్ని పట్టుకుని, మెల్లగా నేలకి ఒరుగుతూండగా, అప్పుడే... ఆటోలో అటువైపుగా వెళ్తున్న ఆమె వర్ధనమ్మగారిని చూడటమూ, గుర్తుపట్టడమూ, సంతోషంతో ఒళ్ళు తెలీకుండా — "పిన్నిగారూ.. పిన్ని గారూ..." అని ఆటోలోంచి గెంతబోగా, ఆటోవాడు బ్రేక్ వేసి, "ఏమైందమ్మా" అంటూ ఆశ్చర్యపోవటమూ, ఆమె ఆటో దిగి పరుగెత్తినట్లు వర్ధనమ్మగారిని సమీపించటమూ జరిగింది.


"నే నెంత అదృష్టవంతురాలిని పిన్నిగారూ. మీ కోసం వారం రోజుల నించీ వెదుకుతున్నాం వూరంతా... మొత్తానికి పట్టుకున్నాను... మీరు... నా కొక సహాయం చేయాలి పి...న్ని..." ఆవిడ స్పృహ కోల్పోయారని గుర్తించింది. ఆవిడ కూర్చున్న చోట ఎర్రగా మడుగు.

విషయం అతి తేలికగా అర్థమైపోయిందామెకి. ఆవిడకి సేవ చేయటమూ, స్పృహ తెప్పించటమూయే తన జీవిత పరమావధి అన్నట్లు సపర్యలు చేసింది. బి.పీ. చూసింది. పిన్నిగారు చాలా ప్రమాదంలో వున్నారని అర్థం చేసుకుంది. బట్టలు మార్చింది. గ్లూకోజు యిచ్చింది.

వర్ధనమ్మగారికి స్పృహ రాగానే, కనబడ్డ ఆ అపరిచితు రాలిని చూసి, "ఇంతకీ ఎవరమ్మా నువ్వు? ఏం పని మీద వచ్చావో పాపం.. నీ మీద పడిపోయాను... అవునా? సమయానికి ఆ పార్వతీదేవే స్వయంగా వచ్చినట్లు..." ఆయాసంగా ఆగారావిడ.

"పార్వతీ దేవినే అనుకోండి పిన్నిగారూ.. హైమవతిని. మీరు నన్ను గుర్తుపట్టలేదు అవునా? అప్పుడు... అంటే, పదిహేను.. పద్దెనిమిదేళ్ళ క్రిందట.. మీ యింటి పక్కనే వుండేవాళ్ళం... రావుగారూ, నేనూ, మా జానీ, బానీ..!" అందా యువతి, ఆవిడకి గుర్తొస్తుందన్న ఆశతో కళ్ళు మిలమిల్లాడిస్తూ. ఆ యువతి ఎవరో గుర్తురాకపోయినా, ఆ ఆప్యాయతకి కళ్ళు చమర్చాయి ఆవిడకి. ఆ స్పందనని బంధిస్తూ, వూపిరి బిగబట్టి కళ్ళు వెడల్పు చేసి నిశ్శబ్దంగా ఆమె ముఖంలోకి చూడసాగారు. హైమవతి, ఆవిడ గుర్తుపట్టకపోవటాన్ని సమర్థిస్తూ "అవునులెండి, ఏనాటి మాటో గదా! కానీ నాకయితే నిన్నలా గుర్తుంది. అప్పుడు

## పెహలీ నజర్



'అంబైలికల్ కార్డ్'లా
నిన్నూ నన్నూ కలిపే ఒక్క హిందోళం
నా వాయు లీనం మీద రాగాల గమకాలు తీస్తున్నప్పుడల్లా
కొమ్మలమీద ఘనీభవించిన కాల సూచికలు
కారి జారి ప్రవహిస్తూ వుంటాయి
'జేమ్స్ టర్నర్' సంధ్యా సమయాల్లోకి-
అంతగా కాకపోతే
ఏమున్నది నేస్తం నీకూ నాకూ మధ్య?
కలల పులుగు పిట్ట
నా కనురెప్పల మీద కప్పే నీ హరిత చేలాంచలం తప్ప-
నీ తొలి చూపు కుట్టిన గుండె గాయం తప్ప-
మన పెదవులు వేసుకున్న పీట ముడుల్లో
నీ చేతి గాజులు చేసిన చిన్న 'స్క్రాప్' తప్ప-
ఓ స్వప్నం స్ఖలించి
నింగిలోకి దిగబడ్డ 'ఫౌంటెన్ల' మంచి
జాలువారే 'స్పెరమటోజవా'ల వెండి దారాల పరదాలు తప్ప
నాయులీనం నరాలు తెగి కారే రక్తం తప్ప-
ఏమున్నది నేస్తం?
లో పావడా మీద కారా కిళ్ళీ మరకల్లా
నా వాయులీనంలో 'గాలీ దాలీ' అర్థనగ్న చిత్రంలా నువ్వు తప్ప-
మరీ అంతగా కాకపోతే
అంబైలికల్ కార్డ్‌లా ఒక్క హిందోళం తప్ప-
అందుకోసం తపించే
పగులిచ్చిన నా ఒకే ఒక్క వాయులీనం తప్ప-

- డాక్టర్ శ్రీ భాష్యం రాంబాబు

మీరు నవ్వుగా, నాజూగ్గా వుండేవారు. పిన్నిగారూ... మీకు యింకా నేను గుర్తురావటం లేదు కదూ... అవునులెండి, మీకు మాలాంటి పిల్లలు ఎందరో... నా కయితే, మీలాంటి పిన్నిగారు మీ రొక్కరే... మీ కోసం వెదుకుతూ అప్పుడే అనుకున్నాను. 'ఆవిడకి బహుశా నేను గుర్తుండి వుండను' అని. అవును, మీకు కరుణతో ఉపకారం చేయుట మొక్కుబడి కాదు మంచి గుణం. చేసిన ఉపకారాన్ని మర్చిపోయే మంచి తనం మీది. అయినా నేను గుర్తుచేయక మానను... వినండి... మీరు మలక్‌పేటలో వుండే రోజుల్లో, మీ పక్కింట్లో ఒక వాటాలో వుండేవాళ్ళం. మీ మనవళ్ళు, కిట్టూ ఆరేడు ఏళ్ళ పిల్లలు... మా భాస్కర్..బాబీ అనే వాళ్ళం..ఎప్పుడూ మీ యింట్లోనే వుండేవాడు. ఎంత పిలిచినా యింటికొచ్చేవాడు కాదు. తిండీ, నిద్రా, ఆట, అన్నీ మీ యింట్లో, మీ పిల్లలతోబాటే! ఆ రోజుల్లో నేను సమస్యలతో, కష్టాలలో వుండి, నా ఎం.డీ. ధ్యాసలో పడి, పిల్లల్ని పట్టించు కునేదాన్ని కాదు. అంతేకాదు, పిల్లలిద్దరినీ మీ దగ్గర వదిలి, నెల్లాళ్ళు ఢిల్లీ వెళ్ళాను రిసెర్చి పని మీద. ఆ తర్వాతే నాకు ఎం.డీ. డిగ్రీ, ప్రమోషనూ వచ్చాయి. అది మీరు పెట్టిన భిక్షే! పిల్లల్ని వుంచుకుంటానని నాకు ధైర్యం చెప్పి, ప్రోత్సహించి పంపకపోతే, యీ రోజు ఏ దశలో వుండేదానినో, అనుకోటానికి కూడా భయమే. పిన్నిగారూ, మీకు గుర్తు రావటం లేదూ? మా జానకి సరిగ్గా అప్పుడే మీ దగ్గరే, మీ ఇంట్లోనే పెద్ద మనిషయింది. దానికదేమిటో తెలీక, భయ పడి, కంగారు పడి, ఏడుస్తూ కిటికీలో కూర్చుంటే, మీరు దానిని లాలించి, బతిమాలి బుజ్జగించి, సంగతి తెలుసుకుని, ఊరడించి ఉపాయం చెప్పి ఆదుకున్నారు. మూడు రోజులూ చిమ్మిలి తొక్కి పెట్టి, పులగం వండి పెట్టి, నా తల్లిలా సేవ చేశారు. అహ ... సారీ... మిమ్మల్ని నా తల్లిలా .. అని అవమానపర్చను. నా తల్లి ... మీకు తెలుసుగా ... వేరే కులం ఆయనని ప్రేమించి, ధైర్యంగా పెళ్ళి చేసుకున్నానని, నన్ను యింట్లోకి రానివ్వక వెలివేసింది.!!

"ఓ ... నువ్వు... నువ్వు... హైమవా అమ్మా..."అన్నారు అప్రయత్నంగా కొంగుతో ఆమె కన్నీరు తుడుస్తూ.

"హమ్మయ్య... ఇప్పటికి గుర్తొచ్చాను. నా కెంత సంతోషంగా వుందో పిన్నిగారూ. మీరు దొరికారని తెలిసి రావుగారు కూడా చాలా సంతోషిస్తారు. మీకు తెలుసా, రావుగారికి యాక్సిడెంటులో కాలు పోయింది. ఉద్యోగమూ పోయింది దాని వలన. ఇప్పుడాయన ఒక మెడికల్ షాపు పెట్టుకున్నారు. అంతే కాదు, యీ మధ్యే వికలాంగుల సేవా కేంద్రం ప్రారంభించాము. అందుకే, అందుకే నేను మిమ్మల్ని ... మీరు కాదనకూడదు..." అంటూ ఏదో అభ్యర్థించబోయి, అంతలోనే, ఆవిడ అనారోగ్యం, పరిస్థితీ గుర్తొచ్చి "ముందు... మీకు వైద్యం చేస్తాను... మీకు పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది..." అంది ఆవిడ పాదాలపై చేయి వేసి.

వర్ధనమ్మగారికి ఆ చేతి స్పర్శతోనే తన రోగం సగం తగ్గినట్లయింది.

ఇద్దరూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు.

ఆ తర్వాత హైమవతి, ఆవిడ ఆరోగ్యం గురించి జాగ్రత్తలు చెప్పింది. "ఆపరేషను బాబయ్యగారు వూరి నించి రాగానే చేస్తా"నని చెప్పి,

"ఆ తర్వాత మీరు చూడండి మళ్ళీ పాతికేళ్ళనాటి పిన్నిగారిలా అయిపోకపోతే" అంటూ ధైర్యం, నమ్మకం కలిగించింది.

వర్ధనమ్మగారి ఆపరేషను సక్సెస్ అయింది. ఆవిడకి హాస్పిటలు నర్సులు, ఆయాలు ఎంతో శ్రద్ధతో సేవలు చేస్తున్నారు. ఆవిడ మాత్రం అస్తమానం "రావు డు ఉత్తరం వ్రాశాడా, వస్తానన్నాడా, మనవళ్ళకి ఉత్తరం వ్రాశారా... కిట్టూ జవాబు వ్రాశాడా"అంటూ దూరాన వున్న పిల్లల గురించి కలవరిస్తూ వత్సల, శ్రీనివాసరావుగారు వచ్చినప్పుడల్లా వాళ్ళతో యింకా ఎవరైనా పిల్లలు వచ్చారేమోనని ఆశగా వెదుకుతారు. వత్సలే తమ్ముళ్ళకీ, చెల్లెలికీ ఉత్తరం వ్రాసింది ఆపరేషన్ కాబోయే ముందు. అప్పుడు ఆవిడ "ఒద్దులేవే... పాపం ఆందోళన పడతారు. రాలేకపోతే బాధపడతారు' అన్నారు. కానీ, యిప్పుడు ఆవిడ మనసు పిల్లల కోసం ఆక్రోశిస్తోంది. ఆపరేషన్ అయి మూడు రోజులయినా, ఎవరి దగ్గరనించీ ఉత్తరం కూడా లేకపోవటంతో, ఆవిడ మనసులో ఏమనుకున్నారో, అడగటం, చూడటం మానేసి, నిశ్శబ్దంగా అయిపోయారు.

అయిదవ రోజు వత్సలకి పెద్ద తమ్ముడి దగ్గర నించి వచ్చింది ఉత్తరం. చదువుకుని, కోపమూ కసీతో "ఎప్పుడూ రావు డూ, రావు డూ అంటూ కలవరిస్తూంటుంది అమ్మ. చదివి వినిపిస్తాను వాడి నిర్వాకం"అంటూ ఉత్తరం తీసుకుని హాస్పిటలుకి రాబోతూండగా, ఆమె చెల్లెలు మనవళ్ళ దిగింది ఆటోలో.

"ఇంటి కెళ్ళానక్కా, నాన్నగారు అమ్మ యింకా హాస్పిటలులోనే వుందని చెప్పారు. తనకి ఒంట్లో బద్ధకంగా వుందట. నీతో వెళ్ళమన్నారు హాస్పిటలుకి... ఎలా వుందీ అమ్మ..."అంది ఆత్రుతగా. ఆయన బద్ధకం బిల్లు చెల్లించటానికని ఆమెకి తెలీదు.

"అమ్మ బాగానే వుంది. మూడు రోజుల్లో యింటికి వచ్చేస్తుంది. నువ్వీ.. రావు దు ఉత్తరం రాశాడేవ్... అమ్మని చూడటానికి రావటానికి తీరికే లేదుట వాడికి. పద... అమ్మకి చదివి విన్పించినప్పుడు విందువుగానిలే... వెళ్దాం పద, విజిటర్ల టయిము దాటిపోతుంది మళ్ళీ...' అంటూ మనవళ్ళ వచ్చిన ఆటోలోనే, ఆమెతో కలిసి హాస్పిటలుకి వెళ్ళింది.

వత్సల, మనవళ్ళ ఒక గంటన్నర తల్లి దగ్గర కూర్చుని అదీ యిదీ మాట్లాడి, రావు డి ఉత్తరం చదివి విన్పించి వెళ్ళిపోయారు.

అంతవరకూ, పిల్లలెదురుగా ఎందుకులే కడుపు చించుకోవడం అన్నట్లు, ఎలాగో వూపిరి బిగబట్టి ఆపుకున్న దుఃఖం, వారు కనుమరుగవ్వగానే కట్టలు తెంచుకుంది. కడుపులో పేగులు, పైన కుట్లు కదిలిపోయేలా, కుమిలి కుమిలి ఏడుస్తూండగా, కేసు షీటు అప్పగించటాని కొచ్చిన డాక్టర్ హైమవతి, ఆవిడని చూసి కంగారుగా —


"ఏమైంది, ఎక్కడ నొప్పి..." అంటూ ఒళ్ళు చూడ సాగింది.

"పిన్నిగారూ... మీరిలా ఏడవ కూడదు" అన్నది ఆవిడ మానసికమైన బాధతో ఏడుస్తున్నారని గ్రహించగానే.

"ఏం చేయమంటావమ్మా... నేనూ... మానవీ మాకునీ కాదుగా..." అన్నారు జలజలా కన్నీళ్ళు రాలిపోతూంటే...

## అక్షరం రేపటి స్వప్నం

అక్షరానికి ఒక ఉదయం చాలదు!
హృదయానికి ఒక మాట చాలదు!
మాటల మబ్బుల వెనుక
రగిలి ఉబికి వస్తున్న అక్షర సూర్యుడికి తెర తీయక తప్పదు!
అంతర్‌ముఖ కవలికల నుండి విరిగిన విట్టూర్పు
నిశ్చలన చిత్రాన్ని గీస్తుంది!
ఊహ నుండి తపనతో ప్రసవ వేదనతో
మొగ్గలా విచ్చుకొన్న హరితాక్షరం
ఆకాశం కావచ్చు - భూమి కావచ్చు!
ఆకాశాన్ని కప్పుకొన్న మబ్బు తునక అక్షరం
మేఘ తీవ్రతతో ఆవిరైన బిందువుల్లో తడిసి పరిమళిస్తుంది!
భూమి కలల మీద వాలిన అక్షరం
చెలరేగే ఆశయభావాల్ని కత్తి మొనలా పదునెక్కిస్తుంది!
కాల మైదానంలో కాలి మువ్వలా సవ్వడి చేసే అక్షరం
పగిలిన గుండెల నెత్తుటి చారికల్ని
చెదిరి ఆరిన కలల అడుగుజాడల్ని
వీకేసి ధ్వనింప చేస్తుంది!
మాటే అగ్ని శిఖై జ్వలించే అక్షరం
చీకటి కంఠంపై వెలుతురు ఖడ్గమై
ఆంక్షల సంకెళ్ళు దాటి శతఘ్నిలా పేలుతుంది!
ఉదయిస్తుందే తప్ప అస్తమించని అక్షరం
ఉద్యమ శిఖర జలపాత ప్రవాహాల్లోంచి
భవిష్యత్ స్వప్నాల్ని కంటూ నిరీక్షిస్తోంది...!!!



— యస్.మజీద్

